# కథావేదిక

**మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం.**


## అంతా మనవాళ్లే

- బోణం నాగేంద్రకుమార్

''నమస్కారమండి.''

గదిలో స్క్రిప్ట్ వర్క్ చేస్తున్న కో-డైరెక్టర్ చలపతిరావు తలెత్తి చూసాడు. ఎదురుగా నల్లగా బానెడు పొట్ట, నున్నని బట్టతలతో ఒక ఆసామి కనిపించాడు. అతని ప్రక్కనే సన్నని వ్యక్తి ఉన్నాడు. ఆసామిలో ఇంకో ప్రత్యేకత ఎదుటవారికి తెలియకుండా ఉండదు. అది అతని ఒంటిమీద బంగారం. పది చేతి వేళ్ళకు ఎనిమిది బంగారు ఉంగరాలు ఉన్నాయి. అవి పెద్దమందంతో వెడల్పుగా ఉన్నాయి. వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, ఇంకా జాతక రాళ్ళు పొదగబడి ఉన్నాయి. మెడలో నాలు గైదు పేటలతో లావుపాటి 'బల్లేటిపగ్గం' లాంటి బంగారపు గొలుసులు రెండు ఉన్నాయి. అవి నల్లని గేదెకు పలుపుతాడు కట్టినట్లున్నాయి. ఒక చేతికి గోల్డ్ కోటింగ్ వాచీ, మరొకచేతికి బంగారు చైను ఉన్నాయి.

చేతిలో చిన్న దువ్వెన ఉన్నది. ఆ దువ్వెన





## పాకెట్

''ప్యాంట్‌కి సీక్రెట్ పాకెట్ పెట్టుకుంటారా?'' అడిగాడు టైలర్.

''పెట్టు. కానీ నా ప్యాంట్‌కి సీక్రెట్ ప్యాకెట్ ఉన్నట్లు నీకు తప్పితే ఎవ్వరికీ తెలియదు. అందులో డబ్బు మిస్ అయితే నీదే బాధ్యత.''

## లైబ్రేరియన్

''ఈయనే లైబ్రేరియన్ నరసింహంగారు'' తన ఫ్రెండ్‌కు పరిచయం చేసాడు గోవిందం.

''నమస్తే సార్''

''సైలెన్స్ ప్లీజ్'' చెప్పాడు లైబ్రేరియన్.

-కలపర్తి సత్యం (ఏలూరు)

## జీతం

''రాత్రి ఎక్కడికి వెళ్లారండీ! మీ నెల జీతం ఇలా ఇవ్వండి. మళ్ళీ మరచిపోతారు'' అంది భార్య.

''అదేమిటి రాత్రి అన్నం పెట్టావు, అన్ని మద్దులిచ్చావు. ఈనెల జీతం అడిగి మరీ తీసుకున్నావు. నీ మతిమరుపు మండా. మళ్ళీ ఎక్కడినుండి తేనే జీతం'' అన్నాడు భర్త.

''ఐతే మీరు రాత్రి మళ్ళీ పక్కింట్లో దూరారన్న మాట'' అంటూ నెత్తి బాదుకుందా ఇల్లాలు.

## ర్యాంక్

''మా క్లాసులో ఇరవైమంది ఉన్నాం. మార్కుల్లో నాకు పదో ర్యాంక్ వచ్చింది'' అన్నాడు తుకారాం.

''ఐతే నీకన్నా నేనే మేలు. నాకు సెవెంత్ ర్యాంక్ వచ్చింది'' అన్నాడు శివం.

''ఇంతకూ మీ క్లాసులో ఎంతమంది వున్నారు?'' అడిగాడు తుకారాం.

''ఏడుమంది'' అన్నాడు శివం.

-కలవకుంట్ల గురునాథపిళ్లై (మదనపల్లె)

మాటమాటకీ నెత్తిపైనున్న నాలుగు వెంట్రుకలను దువ్వుతుంది.

''నమస్కారం. రండి కూర్చోండి'' అంటూ సోఫా చూపెట్టాడు చలపతిరావు.

గున్న ఏనుగులా నడుస్తూ సోఫాలో కూలబడ్డాడు ఆ ఆసామి. మోకాళ్ళమీద తన బంగారు ఉంగరాలు కనబడేలా చేతులు ఉంచాడు.

''ఊ! చెప్పండి. ఎవ్వరు మీరు?'' అడిగాడు చలపతి.

''నా పేరు బంగార్రావండి. నాకు మాంచి టి.వి. సీరియల్ తీయాలనే కోరికండి. సానా వాకబు సేత్తేమరి మీ పేరు చెప్పారండి. మీరు కాదనకూడదు మరి'' అన్నాడు బంగార్రావు.

చలపతి చాలా సంవత్సరాలుగా సినిమా, టి.వి. మీడియాల్లో కో-డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. మంచి టెక్నిషియన్‌గా పేరుంది. త్వరలో ఒక టి.వి. సీరియల్‌కు డైరెక్ట్ చేయబోతున్నాడు. తరువాత ఆ టి.వి. సీరియల్ నిర్మాతే సినిమా కూడా చలపతితో తీయాలనే ప్లానుంది. ముఖ్యంగా చలపతికి మంచివాడనే పేరుంది. అయితే ఇతనితో సీరియల్ తీసే నిర్మాత అమెరికా వెళ్ళాడు. నాలుగు నెలల్లో ఇండియా వచ్చేస్తున్నాడు. అందువల్ల ఈ మధ్య సమయంలో ఈ బంగార్రావు సీరియల్ కానిచ్చేద్దామని అనుకొంటున్నాడు చలపతి.

''అలాగా! అయితే ఏ ఛానల్ లోకి తీద్దామనుకొంటున్నారు? ఎంత బడ్జెట్‌లో కావాలి?'' అడిగాడు చలపతి.

''ఈ.టి.వి.గాని, జెమిని టి.వి.లోగాని ఏద్దామండి. బడ్జెట్ ఎంతయినా పర్వాలేదు. కాని ఒక షరతుమరి. నేను ఇలన్ ఏసం ఏయ్యాల, హీరోయిన్‌తో రేప్‌సీన్ ఉండాల.''

'ఇంకానయం హీరో తానేననలేదు' అని మనస్సులో అనుకొని చలపతి...

''అలాగే! దానిదేముంది. విలన్ వేషం మీరే వేద్దురుగాని. కాని రేప్‌లు, గీప్‌లు ఇప్పుడు సినిమాల్లోనే ఉండడం లేదు, సీరియల్స్‌లో అస్సలు పెట్టరు.''

''అలాగంటే కాదుమరి. మీరు ఏదోరకంగా ఆ సీన్ ఇరికించేయాల్సిందే. నేను రేప్ చేయాల్సిందే మరి.'' పట్టుపట్టాడు బంగార్రావు.

''కథను బట్టి చేద్దాంలెండి. నా దగ్గర ఒక స్టోరీ ఉంది. అది నచ్చితే ఓ.కె. లేకపోతే రైటర్ని పిలి పించి మాట్లాడదాం.''

''అబ్బే కథ గురించి మీరేమీ ఆలోచించే అవసరం లేదండీ వీడు మా ఆవిడ పెద్దమ్మ తోడి కొడలు కొడుకు. కూతంత దూరం అయినా నాకు బామర్ది అవుతాడు. మంచి రచయిత. వీడు కథను తయారుచేసాడు. విలన్ హీరోయిన్‌ని రేప్ చేసే సీన్‌తో సహా. మీకు నచ్చి తీరాల. అదే మన కథ. దానినే మీరు తీయాలిమరి.'' అని బంగార్రావు ప్రక్కనున్న బక్క బామర్దివైపు చూసాడు.

అతను, కృష్ణుడి గీతోపదేశంతో కార్యోన్ముఖుడైన అర్జునిడిలా. చలపతికి నమస్కరించి తన చేతిలో ఉన్న కాగితాల దొంతర్ని చలపతి చేతిలో పడేసాడు.

ఆ కాగితాల దొంతర్ని, దానిలో కోడి కెలికినట్లుగా ఉన్న అక్షరాల్ని చూసి భయపడిన చలపతి, కాగితాల దొంతర్ని తిరిగి ఇస్తూ సదరు రచయితనే కథ టూకీగా చెప్పమన్నాడు.

రచయిత కథను కర్ణకఠోరంగా వినిపిస్తూ, మధ్య మధ్యలో పాత్రల్లోకి పరకాయ ప్రవేశం చేస్తూ నటించి, జీవించి కథను పూర్తి చేసాడు. చలపతికి షోషొచ్చినట్లయింది. సదరు రచయిత కథలో ఉన్న ఒక బక్క పాత్రను తనకోసం రిజర్వ్ చేసుకొన్నట్లు కూడా ప్రకటించాడు.


అదే కథను మార్చి, దానికి ఆపరేషన్ చేసి కుట్లు వేసి, కట్లు కట్టి ఒక రూపం తెచ్చాడు చలపతి. అయితే రేప్ సీన్ లేకుండా బంగార్రావును ఒప్పించలేకపోయాడు.

* * *

బంగార్రావు జూబ్లీహిల్స్‌లో మంచి ఆఫీస్ తీసుకొన్నాడు. చలపతి తన అసిస్టెంట్ డైరెక్టర్స్, కొత్త రచయితతో కథకు మాటలు వ్రాసి స్క్రిప్ట్‌ని పకడ్బందీగా తయారు చేసాడు.

బంగార్రావు నలుగురు మనుష్యులతో ఆఫీసుకు వచ్చాడు. నమస్కార ప్రతి నమస్కారాలు అయ్యాయి. ''బంగార్రావుగారూ! స్క్రిప్ట్ అంతా రెడీ అయింది. హీరో హీరోయిన్‌లను సెలక్ట్ చేసుకొంటే మళ్ళీ కాల్షీట్లను బట్టి ఒకటి రెండ్రోజుల్లో షూటింగ్ ప్రారంభించేయొచ్చు'' అన్నాడు చలపతి.

''ఈరోని వెతుక్కునే పనేముందండీ నా సొంత బామర్దుండగా. ఈడే చంద్రం అని.. ఈయనేరా మన డైరెక్ట్రు.. చలపతిగారని'' అంటూ పరిచయం చేసాడు. మనిషి చూడడానికి బాగానే ఉన్నాడు. తప్పనిసరి పరిస్థితుల్లో ఒప్పుకోవలసి వచ్చింది. హీరోయిన్‌గా ఇప్పుడు సీరియల్స్‌లో బిజీగా ఉన్న సౌమ్యను సెలక్ట్ చేసాడు చలపతి.



* * *

షూటింగ్ ప్రారంభం రోజు వచ్చింది.

ముహూర్తం షాట్‌కి బంగార్రావు తన పలుకుబడితో ఇద్దరు రాజకీయ నాయకుల్ని, తెరమరుగవుతున్న ఓ చిన్న సినిమా హీరోని రప్పించి కొబ్బరికాయలు కొట్టించాడు. ఈ ప్రహసనం ఇంచుమించు ఒక రోజు టైం పట్టింది. ఈ ముహూర్త కార్యక్రమాల్ని ప్రత్యేకంగా వీడియో తీయించాడు.

మర్నాడు హీరోయిన్ సౌమ్య, చంద్రం, బంగార్రావుతో 'షాట్' ప్లాన్ చేసాడు చలపతి. బంగార్రావు గిరజాల జుట్టు విగ్ పెట్టి, ధగ ధగ లాడిపోతున్న పూలచొక్కా వేసుకొన్నాడు. నిమిషానికి ఒక్కసారి మేకప్‌లో ఉన్న తన ముఖారవిందాన్ని అద్దంలో చూసుకొని మురిసిపోతున్నాడు.

"చంద్రం నువ్వు విలన్‌తో 'నేను శాంతినే పెళ్ళిచేసుకొంటాను. మా ప్రేమ పవిత్రమైనది. మమ్మల్ని ఎవ్వరూ వేరుచేయలేరు' అని దృఢంగా ఛాలెంజ్ చేస్తున్నట్టుగా చెప్పాలి. బంగార్రావుగారూ మీరు 'హ్హాహ్హాహ్హా' అని భయంకరంగా నవ్వి 'ఈ శేషావతారం పగబడితే ఏం జరుగుతుందో చూస్తావు. మీ అంతు చూడందే నేను నిద్రపోను' అంటూ క్రూరంగా డైలాగు చెప్పాలి... కెమెరా.. యాక్షన్" అంటూ అరిచాడు చలపతి.

కెమెరా రన్ అవుతుంది కాని హీరో నోటి నుండి ఒక్క ముక్క కూడా బయటకు రాలేదు. 'యాక్షన్' అనడంతో అలాగే బిగిసిపోయాడు. డైలాగ్ అటుంచి కాళ్ళు చేతులు వణకసాగాయి.

మొత్తం మీద చలపతి కష్టపడి హీరోచేత చిన్నపిల్లాడు పాఠం అప్పజెప్పినట్లు డైలాగ్ చెప్పిస్తే బంగార్రావు తన డైలాగ్‌ను "హి..హి..హి." అంటూ మొదలుపెట్టాడు. చలపతికి పిచ్చెక్కినట్లు అయింది.

"అయ్యా! బంగార్రావుగారూ! హి.. హి.. హి అంటే అవతలివాడు నవ్వుతాడుగాని భయపడడు. గట్టిగా "హ్హా..హ్హా..హ్హా" అంటూ భయం కలిగే విధంగా నవ్వాలి" అని చెప్పి ఇంకో టేక్ చెప్పాడు చలపతి కెమెరామెన్‌కి.

టేకులు కేకుల్లా అయిపోతున్నాగాని బంగార్రావు చేత డైలాగ్ చెప్పించలేక అతను చెప్పిందే ఓ.కె. చేసేసాడు చలపతి. మొత్తం మీద ఆరోజు షూటింగ్ అయింది.

బంగార్రావు ఒక స్టిల్ ఫోటోగ్రాఫర్‌ని పెట్టాడు. బంగార్రావు కదిలితే ఫోటో అన్నట్లు, ఫోటో మీద ఫోటో తీయించేస్తున్నాడు. షూటింగ్ జరిగే సమయం కంటే స్టిల్స్ తీయించుకోవడానికి ఎక్కువ సమయం కేటాయించబడుతుంది.

బంగార్రావు ఊరి నుండి అతని స్నేహితులు, చుట్టాలు, అనుచరులు షూటింగ్‌కి వరదలా వస్తున్నారు. వాళ్ళంతా బంగార్రావు నటనా కౌశలనాన్ని మెచ్చుకొంటూ అతన్ని పొగడ్తలతో ముంచెత్తసాగారు.

దానితో రాబోయే కాలానికి వెండితెరలో కాబోయే విలన్ తనేనని కలలు కనసాగాడు. అంతేకాకుండా వచ్చిన వాళ్ళలో చాలామంది చేత వేషాలు వేయించేస్తున్నాడు. ఇంతకు ముందు అనుకొన్న టాలెంటెడ్ నటుల్ని తీయించేసిమరీ తన వాళ్ళకు వేషాలు ఇప్పించేస్తున్నాడు బంగార్రావు.

చలపతికి అర్థం అయిందేమిటంటే ఈ సిరియల్ని ఏదోరకంగా చుట్టేసి, చెక్ తీసుకొని, చెక్కేయడం మేలని. అదే తన ప్రాణానికి, భవిష్యత్‌కు రక్ష అనుకొన్నాడు.

* * *

బంగార్రావు చాలా ఉత్సాహంగా ఉన్నాడు. రేప్‌సీన్‌కి లైటింగ్ రడీ చేస్తున్నాడు కెమెరామెన్. చలపతి బంగార్రావు వంక ఒకసారి చూసాడు. అతను అద్దం ముందుంచుకుని సుమారు గంటబట్టి 'టచప్' చేసుకొంటున్నాడు.


చలపతి సౌమ్యను పిలిచి ఏదో చెప్పాడు. సౌమ్య సరేనంటూ నవ్వింది. బంగార్రావు రడీ అయ్యాడు.

"మీరు హీరోయిన్‌ను పట్టుకోవాలి. ఆ అమ్మాయి మంచం చుట్టూ పరుగుపెడుతుంది. కెమెరా ఆన్ చేసే ఉంటుంది. మీరు పరుగు ఆపకుండా యాక్ట్ చేయాలి. లేకపోతే రియాలిటీ దెబ్బతింటుంది." అన్నాడు చలపతి. మీకెందుకు నేనున్నాను అన్నట్లు ఓ నవ్వు విసిరాడు బంగార్రావు.

చలపతి యాక్షన్ చెప్పాడు. సౌమ్య మంచం చుట్టూ బంగార్రావుకు అందకుండా పరుగెడుతుంది. బంగార్రావు తన భారీ శరీరంతో సౌమ్యను పట్టుకొనడం కోసం పరుగుపెడుతున్నాడు.

ఐదు నిమిషాలు అయింది. బంగార్రావు ఆయాసంతో రొప్పుతున్నాడు. డైరెక్టర్ కట్ చెబుతాడేమోనని పరుగు ప్రారంభం నుండి చూస్తున్నాడు. చలపతి కట్ చెప్పడంలేదు. ఆయా

## చాక్లెట్స్ క్రేజ్




చాక్లెట్స్ అంటే ఇష్టపడని వారెవరూ ఉండరు. ప్రపంచంలో అత్యధికంగా చాక్లెట్లు తినేది బెల్జియంలోనే. సగటున సంవత్సరానికి ఎనిమిన్నర కిలోల చాక్లెట్లు తింటారట ప్రతి ఒక్కరూ. ఈస్టర్ పండుగ సందర్భంగా చాక్లెట్ తయారు చేయడంలో ప్రావీణ్యం పొందిన పాకశాస్త్ర ప్రవీణులు అనేకరకాల కోకో చాక్లెట్లు తయారు చేస్తున్నారట. బెల్జియంలోని ప్రజలలో 70 శాతం కోకో చాక్లెట్‌లు తింటుండగా, 30 శాతంమంది ప్రజలు కోకోబటర్ చాక్లెట్లు ప్రిఫర్ చేస్తారుట. ఫ్రెంచ్ చాక్లెట్లు చేదుగా ఉంటే, స్విట్జర్లాండ్ చాక్లెట్లు తియ్యగా ఉంటాయి. అనేక బొమ్మల ఆకారంలో చాక్లెట్లు తయారుచేస్తున్నారట పిల్లల్ని ఆకట్టుకోవడానికి. ఓ కోడిగుడ్డు ఆకారంలో చాక్లెట్ తయారుచేసిన క్రెడిట్ బెల్జియంవారిదే.

## ఇంట్లో సినిమా

మనం థియేటర్‌కి వెళ్లి సినిమా చూడాలంటే తయారుకావాలి, ఆటోలో వెళ్లాలి, టిక్కెట్లు దొరకాలి, సిగరెట్ పొగల మధ్య, చెమట వాసనల మధ్య సినిమా చూడాలి. తీరా అది బాగా లేకపోతే దిగులు. ఆ బాధలేవీ లేకుండా లండన్‌లోని కొంతమంది ఓ బృందంగా ఏర్పడి కోరినవారి ఇంటికి వెళ్లి కామెడీషోలు ప్రదర్శిస్తున్నారు. మనం వారిని బుక్ చేసుకుంటే మనం చెప్పిన టైమ్‌కి ఇంటికి వచ్చి కామెడీ నాటకాలువేసి వెళ్లిపోతారు డబ్బులు తీసుకుని. దీనికి కావాల్సిందల్లా కూర్చోవడానికి ఓ సోఫా సెట్ మాత్రమే. కామెడీ షోలంటే ఇప్పుడు లండన్‌లో మంచి గిరాకీ ఏర్పడింది. సినిమాకి వెళ్లి కుర్చీల్లో ఇబ్బందిగా కదిలేకంటే హాయిగా ఇంటికే పిలిపించుకుని ఈ షోలు ప్రదర్శించుకుంటే సంతోషంగా ఉందిట. మరి మన ఇండియాలో కూడా ఎప్పుడొస్తాయో!

\- ప్రియ



సంతో రొప్పుతూ పరుగును స్పీడు తగ్గించాడు. తను తగ్గించడమేమిటి, బంగార్రావు ప్రమేయం లేకుండానే స్పీడు తగ్గించేసింది అతని శరీరం.

''బంగార్రావుగారూ! స్పీడు తగ్గించవద్దు. రియాలిటీ దెబ్బతింటుంది. మీరా అమ్మాయిని పట్టుకోవసిందే. ఊ.. పరిగెట్టండి'' అంటూ అరుస్తున్నాడు చలపతి.

బంగార్రావు ఇంకొక అరక్షణం తన శరీరాన్ని స్వాధీనం చేసుకొని పరుగెత్తాడు సౌమ్యను పట్టుకోవడానికి. మరుక్షణం అతని కాళ్ళు తేలిపోయి, కళ్ళు తిరిగి, వళ్ళంతా చెమటముద్దయి తూలుతూ మంచం మీద బోర్లా పడిపోయాడు. మంచం భూకంపం వచ్చినట్లు ఊగింది.

బంగార్రావు మొహం మీద నీళ్ళుకొట్టి, మంచినీళ్ళు పట్టించి కుర్చీలో కూర్చోబెట్టారు. గంటకు గాని మామూలు మనిషి కాలేకపోయాడు. కొద్దిగా తేరుకొని మనుష్యుల్ని గుర్తుపడుతున్న బంగార్రావుతో చలపతి–

''సార్! చాలా బాగా చేసారు. అయితే కొంచెం స్పీడు పెంచాల్సింది. అయినా పర్వాలేదు. ఇంకో టేక్ తీసుకొందాం.'' అన్నాడు.

బంగార్రావు కంగారుగా, నీరసంగా ''ఇంకో టే..కా..?'' అన్నాడు.

''పోనీ రేపు తీసుకొందాం.''

''రేపా. వద్దుబాబోయ్.. వద్దు.. రేపులూ గీపులూ అస్సలు వద్దు'' అంటూ చేతులు జోడించాడు బంగార్రావు.

''అరే ముందు కావాలని పట్టుబట్టారు. ఇప్పుడు వద్దంటే ఎలా? కథ మారిపోతుంది కదండీ'' వచ్చే నవ్వుని పంటిక్రింద నొక్కిపెట్టి సీరియస్‌గా అడిగాడు చలపతి.

కుర్చీలో కూర్చొన్న బంగార్రావు కంగారుగా లేచి చలపతి చేతులు పట్టుకొని–

''అయ్యా! ఇవి చేతులుకావు. నా ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి. బుద్ధితక్కువయి రేపో అన్నాను. ఇంకోసారి ఆ సీన్ పెడితే నా గుండెకాయ ఊడి నేల పడిపోతుంది.

చావు తప్పి కన్ను లొట్టపోయినంత పనయింది మరి.'' అన్నాడు దీనంగా. చలపతి రేప్‌సీన్ లేకుండా (అస్సలు ఆ సీన్ వ్రాయనే లేదు) షూటింగ్ అయిందనిపించి గుమ్మడికాయ కొట్టించాడు.

అందరికీ డబ్బులు బాగా ముట్టచెప్పాడు బంగార్రావు. పంజరంలో చిక్కుకొన్న పక్షికి స్వేచ్ఛ లభించి ఆకాశంలో ఎగిరినట్టుగా ఉంది చలపతికి.

ఇంకెప్పుడూ రాజీపడి ఏ ప్రాజెక్ట్ చేయకూడదని అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాడు చలపతి.

అందరి దగ్గర వీడ్కోలు తీసుకొని బంగార్రావుతో ''బంగార్రావుగారూ! ఏదో మీకు సీరియల్ చెయ్యాలని చేసాను. నిర్మాతగా ఎలాగూ మీ పేరుంటుంది కాబట్టి దర్శకుడిగా కూడా మీ పేరే వేసుకోండి. నా పేరు ఎక్కడా వేయవద్దు'' అన్నాడు. దర్శకుడిగా తనపేరు వేసి, దానిని ఎవరైనా చూస్తే దర్శకుడిగా తన భవిష్యత్తు సమాధి అయిపోయినట్లేనని చలపతికి తెలుసు.

నిర్మాత, దర్శకత్వం– బంగార్రావు. ప్రొడ్యూసర్, డైరెక్షన్– బంగార్రావు రాబోయే తన పేరును ఊహించుకొంటూ కలలు కంటున్న బంగార్రావుకి చలపతి వెళ్ళిన సంగతి కూడా తెలియలేదు.

* * *

సీరియల్ తీద్దామన్న నిర్మాత ముందు సినిమా మొదలుపెట్టాడు చలపతి దర్శకత్వంలో.

స్టూడియోలో షూటింగ్‌తో బిజీగా ఉన్న చలపతి దగ్గరకు అసిస్టెంట్ వచ్చి సెల్‌ఫోన్ ఇచ్చాడు. అవతల బంగార్రావు లైన్‌లో ఉన్నాడు.

''హలో..''

''హలో! చలపతిగారా, నేను బంగార్రావును. మరేమో మన సీరియల్‌ని ఈటివి, జెమిని టివి వాళ్ళే కాకుండా మిగతా చిన్నాచితకా చానెళ్ళు కూడా వద్దంటున్నాయి మరి. ఏం చేయాలి సార్?''

''నిర్మాత, దర్శకత్వం మీ పేరే వేసుకొన్నారా?''

''ఆయ్! నిర్మాత, దర్శకత్వం– బంగార్రావు అని తెలుగు, ఇంగ్లీషు, హిందీలలో కూడా వేయించేసామరి.''

'హమ్మయ బ్రతికించావ్ అనుకొని...'

''ఆ కాసెట్లను మీ ఊరు తీసికెళ్ళి, ఆ సీరియల్‌లో నటించిన మన నటవర్గాన్ని కూర్చోబెట్టుకొని వారం, వారం ఒక్కొక్క ఎపిసోడ్ చొప్పున చూసేయండి'' అని చెప్పి సెల్ కట్ చేసి తర్వాత షాట్ కోసం కెమెరామెన్‌తో మాట్లాడడానికి వెళ్ళాడు చలపతి.

★

## యాడ్ ఫిల్మ్‌లో హేమమాలిని



షారూఖ్, అమితాబ్, సల్మాన్, ఐశ్వర్య, చిరు, రజనీ వీళ్లంతా యాడ్స్ చేసి బోలెడు డబ్బు సంపాదిస్తున్నారు. నేను మాత్రం ఎందుకూరుకోవాలీ అనికాబోలు హేమమాలిని 'రాహుతరూహ' అనే ఓ కొత్త ప్రాడక్ట్‌కు యాడ్ ఫిల్మ్ చేసింది. చాలా సంవత్సరాలుగా ఉన్న ఆమె కోరిక ఇప్పుడు నెరవేరిందిట. డబ్బెవరికి చేదు మరి!

## పుత్రోత్సాహం

హీరోల కుమారులు, డైరెక్టర్ల కుమారులు, నిర్మాతల కుమారులు సినీ ఫీల్డ్‌లోకి దూసుకొస్తున్న రోజులివి. ఆ కోవలోనే నిర్మాత ఆర్.బి.చౌదరి తన తనయుడ్ని కూడా టాలీవుడ్‌కి పరిచయం చేస్తున్నారు. తెలుగు, తమిళ చిత్రాలకు ఎందరో కొత్త హీరోల్ని, దర్శకుల్ని పరిచయం చేసారు. అయితే తన తనయుడ్ని ఫీల్డ్‌లోకి తీసుకురావడం చాలా ఆనందంగా ఉందని చెప్తున్నారాయన. అవున్మరీ! ప్రొడ్యూసరే తండ్రి కనుక వాళ్ళిష్టం వున్నట్లు తీసుకోవచ్చు.

\- ప్రియ

